# Lesson Plan / Unit Plan

1. **ఉపాధ్యాయుని పేరు** : కె. సురేష్
2. **బోధిస్తున్న తరగతి** : 8 వ తరగతి
3. **పాఠం పేరు** : 8.1 పటాల అధ్యయనం - విశ్లేషణ
4. **కావలసిన పీరియడ్ల సంఖ్య** : 8

## I. విషయావగాహన:

- ఒక ప్రాంతాన్ని ఆకాశం నుంచి తీసిన చిత్రానికి, ఆ ప్రాంత పటానికి మధ్యగల తేడాలు, పోలికలు చెప్పగలరు.
- నిర్దేశించిన సమాచారం ఆధారంగా పటాలు వివిధ రకాలుగా ఉంటాయని వర్గీకరిస్తారు.
- వివిధ కాలాలకు చెందిన పటాలను వివరించగలరు.
- ప్రపంచంలో పటాలను మొట్టమొదట మట్టి పలకలపై సుమేరియన్లు తయారుచేసారని గుర్తిస్తారు.
- గ్రీకులు యాత్రల వివరణల ఆధారంగా పటాలు తయారుచేసారని గుర్తిస్తారు.
- నావికులకు ఉపయోగపడే పటాలు చాలా ఖచ్చితత్వాన్ని కల్గిఉండటానికి గల కారణాలు వివరించగలరు.
- ప్రాచీనకాలంలో పటాల మధ్యలో గ్రీసు, రోమ్ ఉండటానికి గల కారణాలు వివరించగలరు.
- పటాలు తయారు చేయుటకు అరబ్బులకు టాలమీ పుస్తకాలు ఉపయోగపడ్డాయని గుర్తిస్తారు.
- ఆధునిక కాలంలో పటాల వినియోగం గూర్చి తెలియ చేయగలరు.
- అట్లాసు ఉపయోగాలను వివరించగలరు.
- పటాలలో ఎత్తు పల్లాలను చూపించగలరు.
- కాంటూరు రేఖలను నిర్వచించగలరు.
- జనాభా పటాన్ని తయారు చేయగలరు.
- ఆధునిక కాలంలో పటాల వినియోగం గూర్చి తెలియ చేయగలరు.
- పటాల ప్రాముఖ్యతను తెలియచేయగలరు.

## II. ఇచ్చిన అంశాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం:

- వివిధ కాలాల్లో పటాల తయారీపై తన అభిప్రాయం చెప్పగలరు.
- వలసల ఏర్పాటు, అన్వేషణలు, సైనిక వినియోగం – పటాల తయారీపై వ్యాఖ్యానించగలరు.
- పటాల తయారీలో దూరాలు, దిశలు ఖచ్చితమైన కొలతలతో గీయాలని వ్యాఖ్యానించగలరు.
- వలసలను ఏర్పాటు చేసుకోవడానికి, అన్వేషణలు చేయడానికి, సైనిక వినియోగార్థం పటాలను తయారు చేసేవారని వ్యాఖ్యానించగలరు.

## III. సమాచార నైపుణ్యాలు:

- వివిధ ప్రాంతాల అన్వేషకుల సమాచారాన్ని క్రింది పట్టిక రూపంలో సేకరించగలరు.

| వ. సంఖ్య | కాలం | అణ్వేషకుని పేరు | దేశం | కనుగొన్న ప్రాంతం లేదా మార్గం |
|---|---|---|---|---|
| 1 | | | | |
| 2 | | | | |
| 3 | | | | |

- ❑ పాఠ్య పుస్తకం ఆధారంగా వివిధ జిల్లాలకు చెందిన క్రింది సమాచారాన్ని క్రోడీకరించి పట్టిక తయారు చేయగలరు.

| వ. సం. | జిల్లా పేరు | సగటు వర్షపాతం | మృత్తికలు | అడవులు | ఖనిజాలు |
|---|---|---|---|---|---|
| 1 | | | | | |
| 2 | | | | | |
| 3 | | | | | |

- యుద్ధ సమయంలో సైన్యానికి పై పటాలు ఎందుకు ఉపయోగపడుతాయో జాబితా తయారుచేయగలరు.
- ప్రాచీన గ్రీకులకాలంనాతికి, నేతికి పటాల వినియోగంలో మార్పులు వచ్చాయని భావిస్తున్నావా? వీటి మధ్య గల పోలికలు తేడాలు పట్టిక రూపంలో పొందుపరుస్తారు.

**IV. సమకాలీన అంశాలపై ప్రతిస్పందన:**

- ప్రస్తుత కాలంలో పటాలు అందరికి అందుబాటులో ఉండటంపై ధనాత్మక దృక్పథంతో స్పందిస్తూ పటాల అవసరం గూర్చి తెలియ చేయగలరు.
- ప్రాచీన కాలంలో భౌగోళిక అన్వేషణలను స్పూర్తిగా తీసుకొని నేటి కాలంలోని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తారు.
- పటాల రూపకల్పనలో తను స్వంతంగా చిహ్నాలు రూపొందిచుకుంటారు.

**V. పట నైపుణ్యాలు:**

- విద్యార్థులు పటాలను శాస్త్రీయంగా ఎలా రూపొందించాలో తెలుసుకొంటారు.
- తమ పాఠశాల, గ్రామ, మండల పటాలను గీయగలరు.
- పటాలలో సాంప్రదాయంగా వాడే కొన్ని సంకేతాలు గూర్చి తెలుసుకొంటారు.
- అట్లాసులో వివిధ విషయ నిర్దేశిత పటాలను అధ్యయనం చేయగలరు.
- విషయ ఆధారిత పటాలను వర్గీకరించగలరు.
- శ్రీలంక, భారత దేశం, చైనా, ఆఫ్రికా, అరేబియా, ఆంధ్రప్రదేశ్ లను మ్యాపులలో గుర్తిస్తారు.
- భారతదేశ జనసాంద్రత చూపే పటాన్ని చదవగలరు, అర్థం చేసుకోగలరు, విశ్లేషించగలరు.
- ఆంధ్రప్రదేశ్ సగటు వర్షపాతం సూచించిన పటంను చదవగలరు, అర్థం చేసుకోగలరు.

**VI. ప్రశంస సున్నితత్వం:**

- అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా పటాలను ఖచ్చితంగా గీయడానికి గ్రీకుల ప్రయత్నాలను ప్రశంసిస్తారు.
- ప్రాచీన కాలంలో ప్రఖ్యాత భౌగోళిక శాస్త్రవేత్తలలో ఒకరైన టాలమీ గీతలను ఉపయోగించి సవివరమైన పటాలు తయారు చేయడాన్ని ప్రశంసిస్తారు.
- ప్రాచీన కాలంలోని పటాలు ప్రపంచం మొత్తాన్ని చూపించకుండా కొంతభాగాన్ని మాత్రమే చూపించడాన్ని ఆశ్చర్యం వ్యక్తపరుస్తారు.
- గెరార్డ్ మెర్కెటర్ పటాల రూపకల్పనలో చూపిన మౌలిక కృషిని ప్రశంశిస్తారు.

**టీచర్ నోట్స్:**

- భూ ఉపరితలంపై ఉన్నటు వంటి విషయాలను ప్రతిబింబించేది పటము. అంటే భూభాగంపై ముఖ్యమని భావించే అంశాలను చూపించటానికి పటములను ఉపయోగిస్తాము. ఉదాహరణకు వర్షపాతం, నేల రకాలు, పంటలు, పాఠశాలలు.
- చిత్రం అంటే ఒక ప్రాంతం లేదా అంశంకు సంబంధించిన నిజమైన వాటిని దృగ్గోచరంగా గీయటం ద్వారా ప్రతిబింబించటం.
- మొదట పటాలను నాలుగు వేల సంవత్సరాల క్రితం సుమేరియన్లు తయారు చేసారు. వీటిని మట్టి పలకలపై చేసారు.
- మధ్యాహ్న సమయంలో సమాన పొడవుగల నీడలను కలుపుతూ అక్షాంశాలు గీస్తారు.
- పటాల రూపకల్పనలో గందర గోళాన్ని నివారించటానికి అందరూ ఒకే విధంగా అర్థం చేసుకోవటానికి వీలుగా టోపోషీట్లు లోని గుర్తులను వాడతారు.

| పీరియడ్ | బోధనాంశం | బోధనా వ్యూహం | బోధనా సామగ్రి |
|---|---|---|---|
| 1 | వివిధ కాలాలలో పటాలు- సుమేరియన్ మట్టిపలక పటాలు, బాబిలోనియన్ మట్టి పలకల పటాలు | చర్చా పద్ధతి- ప్రశ్నోత్తర పద్ధతి | గ్లోబు, అట్లాసు, మ్యాపులు, పాఠ్య పుస్తకము, చార్టులు, ఫ్లాష్ కార్డులు |
| 2 | గ్రీకు భౌగోళిక శాస్త్రజ్ఞులు తయారు చేసిన పటాలు | మైండ్ మ్యాపింగ్, కృత్యాధార పద్ధతి | ప్రపంచ పటం, ఇంటర్నెట్, పి.పి.టి. |
| 3 | అరబ్బులు గీసిన పటాలు | జట్టు కృత్యాలు – చర్చ | మ్యాపులు, పవర్ పాయింట్స్ |
| 4 | గెరార్డస్ మెర్కెటర్ – ప్రక్షేపణం | కృత్యాధార పద్ధతి – జట్టుకృత్యం | వీడియో ప్రదర్శన, మ్యాపులు, అట్లాసు, గ్లోబు. |
| 5 | వలసల ఏర్పాటు- అన్వేషణలు | వ్యక్తిగత కృత్యాలు – చర్చ | మ్యాపులు, అట్లాసు, భారతదేశ పటం చిత్రాలు |
| 6 | మనకాలంలో పటాలు వినియోగం | మైండ్ మ్యాపింగ్, కృత్యాధార పద్ధతి | అట్లాసు, భారతదేశ పటం, గ్లోబు, మ్యాపులు, |
| 7 | పటాలలో సాంప్రదాయంగావాడే సంకేతాలు- జనాభాపటం | జట్టు కృత్యాలు – చర్చ<br>మైండ్ మ్యాపింగ్, కృత్యాధార పద్ధతి | మ్యాపులు, అట్లాసు, భారతదేశ పటం చిత్రాలు |
| 8 | ఎత్తుపల్లాలను చూపడం – కాంటూరు రేఖలు – అట్లాసు. | మైండ్ మ్యాపింగ్, కృత్యాధార పద్ధతి<br>జట్టు కృత్యాలు – చర్చ | కాంటూరు చిత్రాలు కలిగిన మ్యాపులు – వీడియో ప్రదర్శన |

**ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు:**

- ఈ పాఠ్యాంశ బోధనద్వారా విద్యార్థులు స్వతహాగా ఒక ప్రాంత పట తయారీ విధానాన్ని తెలుసుకోగలుగుతారు.
- పట తయారీలో పాటించవలసిన జాగ్రత్తలు గుర్తించగలుగుతారు.
- పటాల వినియోగాన్ని, వాటి ఆవశ్యకతను గుర్తించగలుగుతారు.
- వివిధ రకాల పటాలను వర్గీకరించగలిగే నైపుణ్యాలను పెంపొందించుకుంటారు.





ఉపాధ్యాయుని సంతకం

ప్రధానోపాధ్యాయుని సంతకం

సందర్శకుల సంతకం